విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

సోమవారం 20 మే 2024 8 పేజీలు

వలస ఓటర్లే..నిర్ణేతలు

- 60 వేలకు పైగా వలస ఓటర్లు
- రూ.కోట్లు ఖర్చు చేసిన ఇరు పార్టీల నేతలు



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో ఉపాధి లేక వలస పోయిన ఓటర్లే ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణేతలుగా మారారు. వలస ఓటర్లే టిడిపి, వైసిపి అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉద్యోగరీత్యా, మరికొందరు పిల్లలు చదువుకోసము, ఇంకొందరు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాల కోసం, పేద కుటుంబాలకు చెందిన అనేకమంది కూలి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి నివసిస్తుండటంతో వారి ఓట్ల మాత్రం స్థానికంగానే ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి , వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి, పామూరు, సిఎస్పురం మండలాల్లో సుమారు 60 వేల వలస ఓటర్లు ఉన్నాయని తెలుస్తుంది. ఈ వలస ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించడానికి తెదేపా, వైసిపి నేతలు కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిసిన సమాచారం. ఓటర్లకు ముందస్తుగా ఆయా గ్రామాలకు రావడానికి ఆర్టీసీ టికెట్లు రిజర్వేషన్ తో పాటు ఎక్కువ మంది ఉన్నచోట రాకపోకలకు వహన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

ఇరు పార్టీల నేతలు ఆత్మీయ సమావేశాల నిర్వహణ

వలస ఓటర్లను ఆకట్టుకునేందుకు తెలుగుదేశం, వైసిపి రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు వలస ఓటర్లు ఉండే ఆయా ప్రాంత పట్టణాలకు వెళ్లి ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశాలు సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు నెలకు ముందే సమావేశాలు నిర్వహించారు. చెన్నై, బెంగళూరు, మహారాష్ట్ర ,పూనా, బాంబే,హైదరాబాద్ నగరాల్లో అభ్యర్థుల పర్యటించి సమావేశాలు నిర్వహించారు. వలసలు నివారించడానికి పక్క ప్రణాళికతో ఉన్నామని స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలుగు తెలుగుదేశం పార్టీ నేత ఓటర్లకు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసే ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని వైసిపి నేత ప్రచారం చేశారు. వలస ఓటర్లను పోలింగ్ రోజున రప్పించడానికి ఆర్టీసీ బస్సుల్లో ప్రైవేటు వాహనాలు ఏర్పాటు చేశారు ఒక పార్టీ వారు రూ. 11 కోట్లు ఖర్చు చేయగా మరో పార్టీ వారు

మిగతా 2 లో ...

ఈదురు గాలుల బీభత్సం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో వర్షం, ఈదురు గాలుల బీభత్సం బీభత్సం సృష్టించాయి. దీనితో గ్రామంలో చీకటి వాతావరణం, తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. నిన్నటి రోజున కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు గ్రామాల్లో చెట్లు నెలకు రాలాయి. చెట్ల కింద వున్న గృహాలపై చెట్లు పడటంతో గృహాలు ధ్వంసం అయ్యాయి. అక్కడక్కడ వున్న గుడిసెలు, పశువుల కోష్టలు, పై కప్పులు ఎగిరిపోవడంతో పశువులు, మనుషలు నిరా శ్రయులు అయ్యారు. కరెంట్ స్తంబాలు నేలకూలాయి, విద్యుత్ పరికరాలు కూడా నెలకూలడంతో గ్రామం అంత చీకటి కమ్ముకుంది. పొలాల్లో పడిన వడగండ్ల వాన వల్ల గ్రామంలో వున్న బొప్పాయి తోటలు నెలకు వరిగి కాయలు రాలాయి. బొప్పాయి పంటపై కురిసిన వడగండ్ల వల్ల కాయలకు దెబ్బ తగలడంతో ఏటు ఉపయోగం లేకుండా పోయింది.దీనితో గ్రామంలో తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది.

లారీను ఢీకొన్న ఆర్టీసీ బస్సు 5 లో..

తొలి దశలో అడ్డుకున్నాం.. ఘర్షణలు నివారించాం

- వేగంగా స్పందించిన పోలీస్ శాఖ
- ప్రజా రక్షణలో సమయస్ఫూర్తిగా విధులు
- శాంతిభద్రతల పరిరక్షణకే తొలి ప్రాధాన్యం
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికలవేళ తలెత్తిన ఘర్షణలో జిల్లా పోలీస్ శాఖ సమయస్ఫూర్తిగా వ్యవహరించి తొలి దశలోనే అడ్డు కోవటంతో ఘర్షణలు పెద్దవి కాకుండా నివారించగలిగామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఎస్పీ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల తేదీ నాటి నుంచి నేటి వరకు జిల్లాలో చోటు చేసుకున్న ఘటనలపై జిల్లా పోలీస్ శాఖ వేగంగా స్పందించిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఏదైనా ఘటన జరిగితే ఆ ప్రదేశాలకు 5 నిమిషాలలోనే చేరుకొని నిష్పక్షపాతంగా,నిబద్ధతతో విధులు నిర్వహించి శాంతి భద్రతలను పరిరక్షించామన్నారు. జిల్లాలో పలు చోట్ల ఘర్షణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహి స్తుందని ఎస్పీ తెలిపారు. చీరాలలో కూటమి అభ్యర్థి ఎం.ఎం. కొండయ్య ప్రయాణిస్తున్న వాహనంపై చీరాల

మిగతా 2 లో ...

బెట్టింగ్‌ల జోరు

- అభ్యర్థుల గెలుపు ఓటమిలపై పందేలు
- అత్యధికంగా బాపట్ల అసెంబ్లీ స్థానంపై
- చీరాల, వేమూరు స్థానంపై అదే రీతిలో
- చేతుల మారుతున్న రూ.కోట్లు
- కమీషన్ కోసం రెచ్చగొడుతున్న బెట్టింగ్ బ్రోకర్లు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలపై జిల్లాలో జోరుగా బెట్టింగులు జరుగుతున్నాయి. పార్టీల నేతలు, వ్యాపారులు, ఉద్యోగులు, యువత పందేలు కాస్తుండటం విశేషం. స్థానిక అభ్యర్థులతో పాటు రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందో అనేదానిపై కూడా బెట్టింగులు జరగుతున్నాయి. సమాంతర బెట్టింగులతో పాటు హెచ్చు బెట్టింగుల సైతం కాసుకోవటం గమనార్హం. పోటీలో నిలిచిన అభ్యర్థుల గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగులు కాసుకుంటున్నారు. దీంతో బాపట్ల జిల్లా వ్యాప్తంగా బెట్టింగుల పెద్ద ఎత్తున జరుగుతూ పతాక స్థాయికి చేరుకుంది.

- బాపట్ల జిల్లాలోని ఉన్న ఆరు నియోజకవర్గాల్లోని అభ్యర్థుల గెలుపోటములు, ప్రభుత్వ మార్పు, కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు, పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్‌లు సాధించబోయే మెజార్టీలపై పందెం రాయుళ్లు బెట్టింగులు కాస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయాలు రోజురోజుకు చేతులు మారుతుండటం ఆందోళన కలిగిస్తుంది. జిల్లాలోని గట్టి పోటీ నెలకొన్న బాపట్ల, వేమూరు, చీరాల నియోజకవర్గాల్లో పెద్దఎత్తున పందేలు కాస్తుండడం చర్చనీయాంశంగా మారింది. బాపట్ల నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపు విషయంలో ఒకే వ్యక్తి రూ. 50 లక్షల మేర పందేం కాశారనే విషయం చక్కర్లు కొడుతుంది. మరోవైపు సాగుభూములు సైతం ఎకరాల మేర పందేంలు కాసుకోంటున్నారు. రెండు దశాబ్ధాల తరువాత బాపట్లలో టీడీపీ గెలవబోతుందని జోరుగ బెట్టింగులు జరగుతున్నాయి. మరోవైపు వేమూరులో టీడీపీ అభ్యర్థి నక్కా ఆనందబాబు వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు మధ్య భారీ స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి. చీరాలలో త్రిముఖ పోటీలో ఎవరూ గెలుస్తారనే విషయంపై బెట్టింగులు జరుగుతున్నాయి. వైసీపీ నుంచి కరణం వెంకటేష్, టీడీపీ నుంచి కొండయ్య, కాంగ్రెస్ నుంచి ఆమంచి బరిలో దిగటంతో కరణం వైపే ఎక్కువగా బెట్టింగులు జరుగుతున్నట్లు సమాచారం. మరోవైపు ఎన్నికల ముందు వరకు వైసీపీలో ఉన్న ఆమంచి కాంగ్రెస్‌లోకి వచ్చి పోటీ చేస్తే వైసీపీ ఓటు బ్యాంక్ చీలుతుందని టీడీపీకే లాభం అని టీడీపీ అభ్యర్థి కొండయ్యపై కూడా అదే స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి.

- పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళి, మహిళలు, వృద్ధులు పెద్దఎత్తున పోటెత్తిన నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు ప్రతిపక్ష టిడిపికి పడే అవకాశం ఉందని, అధికార వైసిపి వృద్ధులు, మహిళలకు అందించిన సంక్షేమ పథకాల కారణంగా పాజిటివ్ ఓటు పడిందని అంచనాలతో పెద్దఎత్తున పందేలు కాస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఒక్కొక్కరు పరస్పరం రూ.లక్షకు రూ.లక్షన్నర

మిగతా 2 లో ...

తొలి దశలో అడ్డుకున్నాం.. ఘర్షణలు నివారించాం

(మొదటిపేజీ తరువాయి)

మండలం గవినివారిపాలెంలో జరిగిన దాడి ఘటనపై చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి కారకులైన 6 గురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.గవినివారిపాలెం పంచాయతీ పరిధిలో జరిగిన మరొక ఘటనపై నక్క వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి 5 గురు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. చీరాల పట్టణం,వేటపాలెం మండలంలో వైకాపా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలపై, చీరాల 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ వైకాపా కార్యకర్తపై చేయి చేసుకున్న ఘటనపై, వైకాపా కార్యకర్తలు ఆమంచి కృష్ణమోహన్ ప్రయాణించే వాహనంపై రాళ్ళు దాడికి పాల్పడిన ఘటనల పై చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ లో మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగింది, వీటిలో ఇప్పటి వరకు 61 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.కొల్లూరు మండలంలో పోలింగ్ వేళ పలు గ్రామాలలో ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేసినట్లు కొల్లూరు పోలీస్ స్టేషన్‌కు ఏటువంటి ఫిర్యాదులు రాలేదన్నారు.చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెంలో జరిగిన ఘర్షణలపై చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులను నమోదు చేయడం జరిగిందని ఘర్షణలకు పాల్పడిన 15 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.కర్లపాలెం మండలం గణపవరానికి చెందిన రాజేష్ అనే దళిత యువకుడిపై జరిగిన దాడి ఘటనలో 6 గురిపై కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిదన్నారు.

బెట్టింగ్‌ల జోరు

(మొదటిపేజీ తరువాయి)

చొప్పున పందేలు కాస్తుడడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈలెక్కన జూన్ నాలుగవ తేదీ కౌంటింగ్ సమయానికి ఎందరు ఆస్తులను పోగొట్టుకుని, అప్పుల పాలవుతారనే ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో జరగబోయే పరిణామాన్ని ఊహించి వర్తమానంలో పందేలు కాస్తుండడం వెర్రితనమనే సంగతిని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇరుపార్టీల్లో ఉన్న బ్రోకర్లు కమీషన్ కోసం కొంతమందిని రెచ్చగొట్టి మరీ పందేలు కాసేలా చేయటం విశేషం.

వలస ఓటర్లే..నిర్ణేతలు

(మొదటిపేజీ తరువాయి)

రూ. కోట్లు వరకు వారి కోసం ఖర్చు చేసినట్లు తెలుస్తుంది.

వలస ఓటర్లు రాకతో పెరిగిన పోలింగ్ శాతం

కనిగిరి నియోజకవర్గంలో 2,40,079 ఓట్లు ఉండగా అందులో 2,04,269 ఓట్లు పోలైనాయి. ఓటింగ్ శాతం 85.30గా నమోదయింది. 2019లో ఓటింగ్ సరళి పరిశీలించగా మొత్తం 2,31, 881 ఉండగా అందులో 1,90,730 ఓట్లు పోలయినాయి. ఓటింగ్ శాతం 82.25% నమోదయింది. హనుమంతుని పాడులో మొత్తం ఓట్లు 23,463 ఉండగా పోలైన ఓట్లు 20వేల 642 కాగా పోలింగ్ శాతం 87.97 గా నమోదయింది. వెలిగండ్ల మండలంలో మొత్తం ఓట్లు 28,655 ఉండగా 25,168 ఓట్లు పోలై 87.83 పోలింగ్ శాతం నమోదయింది. సిఎస్పురం 34,259 మొత్తం ఓట్లు ఉండగా 28,324 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 82.67% నమోదయింది. కనిగిరి 72,763 ఓట్లు ఉండగా 62,242 మంది ఓటు హక్కును వినియోగించుకొని 85.54 శాతం నమోదయింది. పీసీపల్లి 29364 ఓట్లు ఉండగా 25443 మంది ఓటు హక్కు వినియోగించుకొని పోలింగ్ శాతం 86.65 నమోదు అయింది. పామూరు 51 575 కోట్లు ఉండగా 42,450 మంది ఓటు హక్కును వినియోగించుకొని 82.30% పోలింగ్ శాతం నమోదయింది. కనిగిరి నియోజక వర్గంలోని ప్రజలందరూ అభివృద్ధి ముందుకు సాగిన మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి జై కొట్టినట్లు తెలుస్తుంది. 6 మండలాల్లో పెరిగిన ఓటింగ్ శాతమే తమకు విజయాన్ని చేకూరుస్తుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసిపి నేత దద్దల నారాయణ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తనకు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉగ్ర నరసింహారెడ్డి, దద్దల నారాయణ మండలాల వారీగా నాయకులతో బూతు ఏజెంట్లతో సమీక్షలు నిర్వహించి భారీ మెజార్టీ చేకూరుతుందని ఇరు పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

దర్శి అభివృద్ధికి మార్గం లేదా..?

విశాలాంధ్ర-దర్శి : నగర పంచాయతీ అసెంబ్లీ నియోజకవర్గం స్వాతంత్ర్య అనంతరం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి దర్శి నియోజకవర్గ కేంద్రంగా ఉంది. 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నుంచి నేటి వరకు నియోజకవర్గ కేంద్రంగా దర్శి కొనసాగుతుంది. పంచాయతీ గాను క్రమంగా దర్శి పట్టణ స్థాయికి ఎదిగింది. 45 వేలకు పైగా జనాభా కోటిన్నరకు పైగా వార్షిక ఆదాయం అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా అభివృద్ధికి నోచుకోలేదు. ప్రధానంగా మురుగు కాలువల సమస్య తీరనిదిగా మారింది. ఆదివారం సాయంత్రం వర్షం పడింది. పట్టణంలో ప్రధాన కూడలైన గడియార స్తంభం సెంటర్లో రెండు అడుగుల లోతు నీరు నిలిచి పోయింది. అద్దంకి రోడ్డు పొదిలి రోడ్డుల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. పొదిలి రోడ్డు పిజియన్ కాంప్లెక్స్ దుకాణాలకు వెళ్లేందుకు వీలు లేకుండా సైడ్ వర్షపు నీరు నిలిచిపోయింది. కాలువలు సక్రమంగా లేకపోవడంతో నీటి ప్రవాహం ఎక్కడికక్కడ నిలిచిపోయింది. కాలువలు ఎండి పోవాల్సిందే తప్ప మార్గం లేదు. కురిచేడు రోడ్డు ఆంజనేయస్వామి గుడి సమీపంలో అనేక వీధుల్లో కాలువలు లేవు. కాంట్రాక్టుల కోసం సిమెంట్ మట్టి రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారే తప్ప అభివృద్ధి దిశగా ఆలోచన చేయడం లేదు. ఖర్చు మాత్రం చేస్తున్నారు. రోడ్డు సైడ్ కాలువలు నిర్మాణం ఒక వీధిలో వేసేటప్పుడు రోడ్డు నిర్మాణానికి అనుగుణంగా సైడ్ కాలువ నిర్మాణం చేయడం లేదు. ప్రధాన రోడ్డు వెంట సైడ్ కాలువ సక్రమంగా లేవు వీధుల్లో సైడ్ కాలవలు లేకపోవడంతో మురుగు నిలిచిపోతుంది. కాలువలు ఎండిపోయి ఉండడంతో వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు రోడ్లపైనే ఉంటుంది. ఉన్న కాలువలు సరిచేసి వీధుల్లో ఉన్న కాలువలు వాటికి అనుసంధానం చేయగలిగితే సమస్య పరిష్కారం అవుతుంది. ఇప్పటికైనా ఖర్చు చేసే ప్రతి రూపాయి పాలకులు, కాంట్రాక్టర్ల కమిషన్ కోసం కాకుండా ప్రతి రూపాయి వ్యయం చేస్తే దర్శిని ప్రగతి పథంలో చూడవచ్చు.

ఈదుమూడిలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఈదుమూడి గ్రామంలో ఆరోగ్యసిరిలో భాగంగా మనం-మనఊరు- మన-ఈదుమూడి స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు కాపూరి వాసు ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు మౌనిక రెడ్డి, కె.వెంకటేష్, సరయు, పల్లవ తదితరులు 140మందికి కంటి ,పళ్ళు, ఇజిసి, బిపి ,షుగర్ గండె తదితర వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. ఈసందర్భంగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కాపూరి వాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సరైన వైద్యం అందని నేపథ్యంలో మాసంస్థద్వార ప్రతినెల వైద్యం అందించాలని సంకల్పించి శ్రీరామ్ మల్టీ స్పెషాలిటి వైద్యశాల వారిని సంప్రదించగా వెంటనే స్పందించి ఈదుమూడి గ్రామాన్ని దత్తతగా తీసుకొని ప్రతినెల వైద్యసేవలు అందించడానికి ముందుకు రావడం జరిగిందన్నారు అదేవిదంగా వైద్యశిబిరంతో పాటు గ్రామంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటడం జరిగిందన్నారు గ్రామంనుండి ఉప్పుగుండూరు వచ్చే రహదారికి ఇరువైపుల బాటసారులకు నీడ కల్పించే విదంగా మొక్కలు నాటామన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు గ్రామస్తులు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఓటు వేసేందుకు ఓటర్లు స్కూలు వద్దకు వచ్చి క్యూ లైన్‌లో లేకుండా ఉన్నారు. అక్కడ ఉన్న పోలీసులు క్యూ లైన్లో ఉండాలని ఓటర్లకు చెప్పగా గ్రామస్తులు పోలీసుల పై గొడవకు దిగారు. పక్కన ఉన్న మహిళా పోలీస్ పోలీసులతో గొడవ ఎందుకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా గ్రామస్తులు ఆమెపై దుర్భసలాడుతూ కులం పేరుతో దూషిస్తూ గొడవకు దిగి జుట్టు పట్టుకొని లాగి కింద పడేశారు. దీంతో కే అనూష స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. విచారంలో భాగంగా ఆదివారం దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ ఉమామహేశ్వర పురం గ్రామంలోని నార్త్ ఎంపీపీ స్కూల్ వద్ద విచారణ నిర్వహించారు. బాధితురాలు కే అనుష తో పాటు దాడికి పాల్పడిన వారిని విచారించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి ఆంజనేయులు, రైటర్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ ప్రేమ నిధి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిద్ధా వెంకటేశ్వరరావు పుట్టినరోజు

విశాలాంధ్ర-చీమకుర్తి : కృష్ణ సాయి గ్రానైట్స్ అధినేత సిద్ధ వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరం, మెగా మెడికల్ క్యాంప్, ఉద్యోగులకు బోనస్, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కృష్ణ సాయి గ్రానైట్స్ అధినేత, రైస్ కాలేజీల అధినేత శిద్ధా వెంకటేశ్వరరావు జన్మదినాన్ని ఘనంగా కృష్ణ సాయి గ్రానైట్స్ ఫ్యాక్టరీలో నిర్వహించారు. శిద్ధా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు, కార్మికులు,మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తన అదృష్టమని అలాగే రక్తదాన శిబిరంలో రక్త దాతలు ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. శిద్ధా భరత్ మాట్లాడుతూ ఉత్పత్తితోపాటు కార్మికుల సంక్షేమమే ధ్యేయం అని, కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. వెంకటేశ్వరరావు, భరత్ లు, ఉద్యోగులకు బోనసులు అందరు చేశారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు ఉపాసన హాస్పిటల్ వారు మెగా వైద్య శిబిరాన్ని కొంతమందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాయి గ్రానైట్ డైరెక్టర్ ఉదయ్, జనరల్ మేనేజర్ మురళీమోహన్, కమలాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సువర్ణ రాజు, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి 'సుందరయ్య' వర్ధంతి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో కనిగిరి పట్టణ సిపిఎం కార్యదర్శి పిసి కేశవరావు, కనిగిరి మండలంలోని చాకిరాలలో సిపిఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలను నిర్వహించారు. సిపిఎం జెండాను ఎగురవేసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. పెత్తందారి వ్యవస్థలకు వ్యతిరేకంగా, కార్మిక ,కర్షక, ప్రజానీకానికి అండగా నిలిచేలా ఉద్యమాలు చేపట్టారని తెలిపారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

డీఎస్పీ బాల సుందరరావు

విశాలాంధ్ర-కొమరోలు : సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి బాల సుందరరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ బాలసుందర రావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓట్లు లెక్కింపు సందర్భంగా ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని డి.ఎస్.పి బాల సుందరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-దర్శి : కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శ ప్రాయం అని సిపిఐ దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. దరిశి సుందరయ్య భవనంలో 39వ వర్ధంతి సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల వయస్సులోనే గాంధిజీ స్ఫూర్తితో స్వాతంత్రోద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారని, ఇంటిలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని 1932 లోనే వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి కూలిరేట్లు పెంచాలని, భూమిపంచాలని, గ్రామం మెత్తానికి కలిపి భోజనాలు చేయించారని అన్నారు. సిపియం వ్యవస్థాపక కార్యదర్శిగా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా, తెలంగాణా రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10 వేల గ్రామాలలో 4 లక్షల ఎకరాల భూములకు పేద రైతులకు నిజాం నవాబు నుంచి పంచి పెట్టారని ఆయన చివరకు పేరులో కులం ఉందని రెడ్డి పదం తొలగించుకున్న మహనీయులు అని , ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపియం, సిఐటియు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- బెస్తవారిపేట : వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథ పాలకుడు పీవీ సుబ్బారెడ్డి అన్నారు. వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు టీవీ గురుస్వామి విద్యార్థులకు కథలు చెప్పడం, పాటలు పాడించడం, స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్ చెప్పడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు 30 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-టంగుటూరు : శాఖ గ్రంథాలయం తమ్ముడు ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేశామని నిర్వాహకులు గుమ్మడి వర్ధన రాజు తెలియజేశారు. ఆదివారం పలువురు విద్యార్థులు పాల్గొని ప్రేరణ కలిగించే పుస్తకాల నుండి మంచి కథలను పిల్లలు చదివి చక్కగా దానిని వివరించడం జరిగిందని తెలిపారు. వేసవి సెలవులలో పిల్లలు స్మార్ట్ ఫోన్లు కు అలవాటు పడి వ్యసనంగా మలుచుకుంటున్నారు, పిల్లలు వాటికి దూరంగా ఉండాలంటే పుస్తక పఠనం అలవర్చే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో తమ పిల్లలను శాఖా గ్రంథాలయానికి పంపించాలని కోరారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం ఆదివారం సుందరయ్య భవనం ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో జాలా అంజయ్య మాట్లాడుతూ సుందరయ్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అని పేర్కొన్నారు. సుందరయ్య చాలా చిన్న వయసులోనే కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారన్నారు. ఆనాడు పార్టీ పిలుపుమేరకు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా మద్రాసులో జరిగిన పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. జైలుకు కూడా వెళ్లారన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించే దాంట్లో కీలకపాత్ర వహించారు అని అన్నారు. ఏపీలోనూ సిపిఎం ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అనేక పోరాటాలు ఆంధ్ర రాష్ట్రంలో చేశారన్నారు. పార్టీలో అంతర్గత పోరాటం చేశారన్నారు పార్టీలో అవలక్షణాలకు వ్యతిరేకంగా మితవాద లక్షణాలకు వ్యతిరేకంగా ఆయన కృషి చేశారన్నారు. 1952లో ఎన్నికల తర్వాత సుందరయ్య రాజ్యసభకు ఎంపికై ప్రతిపక్ష నేతగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష నేతగా పార్లమెంట్లో అందరికీ ఆదర్శంగా ఉండే వారని తెలిపారు. ఆయన సైకిల్ పైనే పార్లమెంట్ కి వచ్చేవారని తెలిపారు. ప్రజా పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పార్లమెంట్లో మాట్లాడే వారిని తెలిపారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాల అంజయ్య పూలమాలవేసి నివాళు లర్పించారు కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు సుందరయ్య చిత్రపటానికి పూల జల్లి నివాళులు అర్పించారు.

కనిగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

- అతివేగంగా ఆటోను ఢీకొన్న కారు
- ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు సంఘటన స్థలంలోనే చనిపోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే కనిగిరికి చెందిన కారు ఒంగోలు వైపు నుంచి కనిగిరికి వస్తుండగా కనిగిరి నుంచి కాశిరెడ్డి కాలనీకి వెళ్తున్న ఆటోను అతివేగంతో దైవంగా నగర వద్ద ఉన్న పెట్రోల్ బంకు ఎదురుగా ఢీకొనడంతో ఆటో అల్లంత దూరంలో ఎగిరి పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కాశిరెడ్డి కాలనీకి చెందిన బత్తుల విష్ణు నారాయణ (56) సంఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగింది. ఆటో డ్రైవర్ రామకృష్ణ, గుండ్లతోటి గురవమ్మ, కస్తూరి అనే మహిళకు తీవ్రగాయాలైనాయి. సమాచారం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై త్యాగరాజు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సను అందజేశారు. గృహమును మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలో పేదలకు 300 మందికి పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం అందించడం జరిగింది. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మచ్చలేని మహనీయుడు. భారతదేశ తొలి ప్రతిపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య పేదలందరికి అన్నం పెట్టే మార్గాన్ని ఎంచుకున్న మహనేత. తనకున్న వందల ఎకరాల సాగుభూమిని కడు పేదలకు పంచి, నిరుపేదగా జీవించిన పేదల ప్రేమ మూర్తి. తన గ్రామం నుండి నెల్లూరు సైకిల్ లేదా కావడి పై సరుకులు తెచ్చి లాభం లేకుండ అసలు ధరలకు అమ్మేవారు. వ్యవసాయ కూలీల కోసం సంఘం పెట్టి కూలి రేట్లు సాధించారు. పిచ్చమానికలు తన ఇంటిలో లేకుండ చేసారు. సమాజంలో ఉన్న కులవివక్ష తమ ఇంటిలో లేకుండ చెయ్యడమే కాకుండా బయట వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారు. ప్రజలలో చైతన్యం కల్పించారు. ప్రజాప్రతినిధిగా సైకిల్ పై పార్లమెంట్ కు వెళ్లి తన నిరాడంబరతను చాటిన నిజాయితీ పరుడు సుందరయ్య నేటి యువత ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి టి భక్త సింగ్ రాజు, డాక్టర్ మొగిలి దేవా తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ఆశాజ్యోతి 'సుందరయ్య'

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని సుందరయ్య కాలనీలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జెండా ఎగుర వేసి అనంతరం సుందరయ్యకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డీకేఎం రఫీ మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తికై కడవరకు పోరాడిన కమ్యూనిస్టు గాంధీ సుందరయ్య అని అన్నారు. ఉద్యమమే ఊపిరిగా ప్రజాసేవకు అంకితమై ఆడంబరాలకు, ఆర్భాటలకు దూరంగా ఉంటూ 6 దశాబ్దాలపైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని అన్నారు. 17 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పిలుపునందుకొని చదువుకు స్వస్తి చెప్పి దేశ స్వతంత్ర కోసం పోరాడి జైలుకు వెళ్లడం జరిగిందని అన్నారు. చిన్నతనంలోనే తన ఇంట బయట ఉన్న కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనేత సుందరయ్య అని అన్నారు. ప్రజా ప్రతినిధిగా పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి తన నిరాడంబరతను చాటుకున్న నిజాయితీకి నిలువుటద్దం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రైతాంగ పోరాటం రథసారథిగా ఆయన సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తనకున్న వంద ఎకరాల భూమిని పేదలకు పంచిన మహనేత సుందరయ్య అని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయన తుదిశ్వాస వరకు కార్మిక వర్గ దృక్పథంతో వారి ప్రయోజనం కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం పోరాటం సాగిస్తూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనేత సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పి రూబెన్, కాశయ్య,విక్టర్, కిరణ్,శారా తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని గార్లపేట రహదారిలో శ్రీ దొంతులమ్మ ఆలయంలో కొలువైయున్న శ్రీ పోలేరమ్మ తల్లి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన పోలేరమ్మ తల్లి పొంగళ్ళ మహోత్సవ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. వేద పండితులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఎటువంటి కరువు, కాటకాలు లేకుండా సకాలంలో వర్షాలు కురిపించి, ప్రజలను చల్లగా చూడాలని శ్రీ పోలేరమ్మ తల్లిని వేడుకున్నాను అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు, ఆదిలక్ష్మి దంపతులు, కంటు గురవయ్య, బొట్టు శ్రీనివాసులు చిన్నిగారి కొండలరావు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'శ్రీ ప్రతిభ' విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులుప్రభంజనం సృష్టించారు. వెన్న జయ చంద్ర రెడ్డి ఆల్ ఇండియా స్థాయి14వ ర్యాంకు, ఘట్టమనేని మోహిత సాయి 37వ ర్యాంకు,కండ్లగుంట పూజ 56వ ర్యాంకు,తోట వెంకట అవినాష్ నాయుడు 70వ ర్యాంకు, పుట్లూరి గోవర్ధన్ 71 వ ర్యాంకు, దారం శ్రీ వర్ధన్ రెడ్డి 81వ ర్యాంకు, ఉండేలా శివ నాగేందర్ రెడ్డి82వ ర్యాంకు సాధించారు. ఇంకా143, 182,199, 290, 299, 310, 384, 411, 440, 456, 479 ర్యాంకులు సాధించారు. 500 లోపు ర్యాంకులను 23 మంది, వెయ్యిలోపు ర్యాంకులను 56 మంది, 2000లు ర్యాంకులను 119 మంది, 3000 లోపు ర్యాంకులను 1777 మంది, నాలుగు వేలు ర్యాంకులను 212 మంది,5 వేలు లోపు ర్యాంక్ లను 237 మంది విద్యార్థులు సాధించారు. అభినందన సభలో విద్యార్థులనువిద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ, అధ్యాపక బృందం అభినందించారు.

పచ్చిరొట్ట ఎరువుతో పంటలు సాగు చేయండి

విశాలాంధ్ర-దొనకొండ: రైతులు పచ్చిరొట్ట ఎరువు పంటలు సాగు చేసుకునేందుకు అనుకూల సమయమిదే అంటూ వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. పొలంలో పంటలు వేసే ముందుగా పచ్చిరొట్ట ఎరువు పంటలైన జీలుగ, జనుము వేయటం వలన నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. నేలలో జీవ రసాయన చర్యలు జరిగి సారం పెరుగుతుందన్నారు. కలుపు మొక్కలును పెరగకుండా చేసి భూమి లోతులో ఉన్న పోషకాలను ఉపరితలానికి తెచ్చి పంట మొక్కలు వినియోగించుకునేలా మారుస్తాయన్నారు. అంతేకాకుండా పచ్చిరొట్ట పశువుల మేతకు ఉపయోగ పడతాయన్నారు. ఈ ఏడాది మండలానికి 3 క్వింటాళ్ళ జీలుగలు, 7 క్వింటాళ్ళ జనుములు మంజూరయ్యాయని, గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తెలిపారు.

పాలేటి గంగమ్మకి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళాపురం గ్రామం సమీపంలో పాలేటి ఒడ్డున వెలిసిన ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భగీరథ పాలేటి గంగాభవాని అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. భక్తులు వేకువజామునే అమ్మవారికి పాల పొంగళ్ళు పెట్టకుని నైవేద్యం సమర్పించారు. నూతన వాహనములు కొనుగోలు చేసినవారు అమ్మవారి సన్నిధిలో వాహనములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

సీఐ రామనాయక్

విశాలాంధ్ర-పామూరు : ఎవరు ఓడిన, ఎవరు గెలిచిన ప్రశాంతంగా ఉండాలని, ఇతరులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని సిఐ రామనాయక్ హెచ్చరించారు. ఆదివారం మండలములోని కంబాలదిన్నె గ్రామంలో ఎస్ఐ మధుబాబు, పోలీస్ సిబ్బందితో సీఐ రామనాయక్ పర్యటించి హెచ్చరికలను జారీ చేశారు. ప్రశాంత వాతావరణము ను కలుషితం చేయడానికి ప్రయత్నించేవారు ఎంతటి వారైనను ఉపేక్షించేది లేదన్నారు. గ్రామంలో ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేయడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను సమావేశపరిచి ఎవరైనా కవ్వింపు చర్యలకు దిగితే ప్రతీకార చర్యలకు పోవద్దని, పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గొడవలు, అల్లర్లను ప్రేరేపించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

స్ఫూర్తి ప్రదాత 'సుందరయ్య'

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య అని సిపియం జిల్లా నాయకులు జె జయంతి బాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పుగుండూరులో సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా జయంతిబాబు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతగా ఎదిగారన్నారు. ఎన్నిఇబ్బందులు ఎదరైన తనునమ్మిన సిద్ధాంతంకొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని అన్నారు. నిరాడంబర జీవితం గడిపారన్నారు. కార్మిక కష్టజీవుల పక్షాన నిలబడి భూస్వామ్య పెద్దదారులకు వ్యతిరేకంగా పోరాడన్నారు. పిచ్చిమానికల కొలతలను ఎదిరించారన్నారు శ్రమకు తగిన పలితం వచ్చేందుకు కృషి చేసారన్నారు. ఆవిదంగా వచ్చినప్పుడే సమాజం మెరుగుపడుతుందని సూచించిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. కులమత అంతరాలకు వ్యతిరేకంగా పోరాడన్నారు. దళితులు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడన్నారు. సమాజంలో బానిసత్వ విముక్తి కొరకు పోరాడన్నారు భూస్వామ్య పెత్తదారులకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ తోపాటు భూమిపై హక్కు కల్పించిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అన్నారు. అదేవిదంగా మిగులు భూములను పేదలకు దక్కాలని పోరాడి సాధించారన్నారు. అణగారిన వర్గాల వారికి గౌరవం దక్కాలని కృషిచేసారన్నారు తనస్వగ్రామంలో పేదలకు నిత్యావసర సరుకులు పడిన రేటుకే అందించారన్నారు. పిల్లలు ఉంటే ఉద్యమానికి ఆటంకం కలుగుతుందని పేదలందరు తన పిల్లలుగా భావించారన్నారు.

పార్లమెంట్‌లో ప్రతిపక్షనేతగా ఉన్న సుందరయ్య సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్ళారన్నారు. ఇంతటి నిరాడంబర జీవితం గడిపి ప్రజల పక్షాన ప్రజాసమస్యలపై పోరాడిన సుందరయ్య త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలగుండెల్లో స్థిరస్థాయిగా నిలవడంతో నేటికి అనేక ప్రాంతాల్లో ఆయన వర్ధంతి సభలు నిర్వహించి గుర్తు చేసుకోవడం గొప్పవిషయమన్నారు. సిపియం మండల కార్యదర్శి టి శ్రీకాంత్, జి బసవ పున్నయ్య, యు వెంకటేశ్వర్లు, కె సుబ్బారావు, కోటేశ్వరావు, రావెళ్ళ వెంకట్రావు, యు శ్రీను, రామాంజనేయులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య..ఆదర్శమూర్తి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పేదల పెన్నిధి, కార్మిక, రైతు సంఘం నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం వెలిగండ్ల మండలం రామలింగాపురం గ్రామంలో జరిగినది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు ఒంటిపెంట మాలకొండ రెడ్డి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి, జైలు జీవితం గడిపిన వ్యక్తి, రైతులకు ఎన్ను దన్నుగా ఉన్న వ్యక్తి, సిపిఎం పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా, గన్నవరంఎమ్మెల్యేగా, ఎంపీగా అనేక పదవులు చేసి పేదల పక్షాన నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. పార్లమెంటుకు సైకిల్ పోయి ఆదర్శప్రాయంగా నిలిచారు, తెలంగాణ రైతు సాయుధ పోరాట ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేసి, కార్మికులకు రోజువారి వేతనం కోసం కూలి గిట్టుబాటు కాలేదని వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆదర్శవంతంగా నిలిచారని వారన్నారు. అలాంటి వ్యక్తి ఆశయాలను కొనసాగించటానికి ఊపిరి ఉన్నంతవరకు పోరాడుతామని అన్నారు. ముందుగా రామలింగాపురం శాఖ పరిధిలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాంటిస్సోరి హై స్కూల్ కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి, వెలిగండ్ల సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి రాయల మాలకొండయ్య, రామలింగాపురం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి రాయల రమాదేవి, జి ఎన్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందె బాలకృష్ణ, హమాలీ వర్కర్స్ యూనియన్ జటికే సురేష్, వివిధ కార్మిక సంఘం నాయకులు కాకర్ల ధనలక్ష్మి, కాకర్ల నాగేశ్వరి, కార్తీక్, నారాయణ, మోహన్, వంశీ, రాచకొండ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

'బాలినేని'ని కలిసిన 'దద్దాల'

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసంలో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరిలో జరిగిన ఎన్నికల సరళిపై చర్చించారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుస్తానని దద్దల నారాయణ ధీమా వ్యక్తం చేశారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసిల మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మాలకొండ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

■ దామరమడుగు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

■ వెలిగండ్ల మండలానికి చెందిన ఇద్దరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు,ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకెళితే ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో నెల్లూరుకు ఐదు కిలోమీటర్ల దూరం ఉండగా కనిగిరి నుండి వెలిగండ్ల మీదుగా చెన్నై వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో వెలిగండ్ల మండలానికి చెందిన ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.మృతి చెందిన వ్యక్తులు వెలిగండ్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన వేమవరపు మరియమ్మ, (46)కంకణంపాడు గ్రామానికి చెందిన వేమవరపు డేవిడ్ (50)లు.తీవ్రంగా గాయపడిన గంధం అరుణ్, హెచ్ఎం పాడు మండలం ముప్పలపాడు గ్రామానికి చెందిన లాయర్కు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుడు డేవిడ్ భార్య విశ్రాంతమ్మకు రంగంపాడు తీవ్ర గాయాలు కావటంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది.వారిని వైద్య చికిత్సల నిమిత్తం హుటాహుటిన నెల్లూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించగా మరింత మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులు నారాయణ ఆసుపత్రికి తరలించారు. మృతులు గాయపడిన వారు ఈ నెల 13న జరిగిన ఎన్నికలకు చెన్నై నుండి తమ స్వగ్రామాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. వీరు చెన్నైలో బేల్దారి పని చేసుకోవడానికి వెళుతుంటారు. గాయపడిన వారిలో సిఎస్పురం మండ లానికి చెందినవారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు.

జయరాంకు ఘన నివాళి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిమండల వైసీపీ నాయకుడు మాగులూరి జయరాం మూడవ వర్ధంతి సందర్భంగా చీమలమర్రి గ్రామంలో వారి నివాసం వద్ద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఈ కార్యక్రమంలో యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి మంగళూరు జయరాం చేసిన సేవలు కొనియాడదగినవని ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ పాలడుగు సుబ్బారావు,ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె.భాష,ఎంపీటీసీ అత్యాల అంకయ్య మరియు గ్రామ నాయకులు తదితరులు.

వైసీపీ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ రెడ్డి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కంజుల సత్యనారాయణ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎన్జీఓ కాలనీలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో మొదలైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా సత్య నారా యణ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులు, వైసీపీ శ్రేణులు సంయుక్తంగా 10లక్షల పారి జాత పుష్పాలతో తొలుత స్వామి వారిని విశిష్ట అర్చనలు, అభిషేకాలతో ప్రసన్నం చేసుకున్నారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి స్వామి వారిని సేవించారు. ఉదయం, సాయంత్రం విధిగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల నామధేయాలు ఉచ్చ రిస్తూ వారిని తిరుగులేని ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని వేనోళ్ళా వేడుకున్నారు. కంజుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా పేదరిక నిర్మూలన జరిగి నవసమాజ నిర్మాణం జరగాలన్నా మళ్ళీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటేశ్వరరెడ్డి, బలరామిరెడ్డి, కంజుల సూర్య కుమారి, విజయలక్ష్మీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను చదువు పేరుతో ఒత్తిడికి గురి చేయకండి

-బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల : పిల్లలను చదువు పేరుతో ఒత్తిడికి గురి చేయకుండా వారిలోని ఆసక్తిని గమనించి వారిలో దాగి ఉండే సృజనాత్మక శక్తి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల, స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో బాపట్ల రోటరీ కళ్యాణ మండ పంలో నిర్వహించిన ఈ తరంలో మేము ప్రత్యేకం స్టూడెంట్స్ సమ్మర్ వర్క్ షాప్ ముగింపు సభకు మొక్కలు నేను శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సంకల్పం ఉంటే ఎంతటి క్లిష్టమైన పనులనైనా సాధించవచ్చున్నారు.కే.జీ టు పీజీ అన్ని కోర్సులను బాపట్లలో అందుబాటులోకి తెచ్చిన ముప్పలనేని శేషగిరిరావు కృషి అనన్య సామాన్యమని ఆయన జీవితం నుండి నేటి తరం విద్యార్థులు స్ఫూర్తిని పొందాలన్నారు.ఈ తరంలో మేము ప్రత్యేకం అనే నినాదంతో ఆరోగ్యకరమైన భావి భారత సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేస్తున్న స్టూడెంట్ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు పిన్నిబొయిన శ్రీమన్నారాయణ కృషిని ప్రత్యేకంగా అభినందించారు.రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు డాక్టర్ రావూరి వీరరాఘవయ్య, రొటీరియన్ సుధీర్ బాబు,ప్రకృతి వైద్యుడు డాక్టర్ కే.శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రశంస పత్రాలను జ్ఞాపకరణం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

విశాలాంధ్ర- తెనాలి : సీపీఎం తెనాలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ ఆదివారం స్థానిక చెంచుపేటలోని సీపీయం పార్టీ కార్యాలయంలో జరిగి ంది. పి.జోనేష్ అధ్యక్షత వహించారు. తెనాలి కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబూప్రసాద్ మాట్లాడుతూ 194 4వ సంవత్సరంలో రచించిన విశాలాం ధ్రలో ప్రజారాజ్యం నేటికి ప్రాసంగిత కలిగి ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటిపథకం గ్రంధాన్ని ప్రామాణికంగా, ఇంజనీర్లు పరిగణిస్తూ వున్నారని, ఆయనకున్న విజన్, ముందుచూపుకు నిదర్శనాలని చెప్పారు. ఆయన రచించిన తెలంగాణా సాయుధ ప్రజా పోరాటం గుణపాఠాలు చైనా భాషలో అనువదించి కాపీలు అక్కడి ప్రభుత్వం కార్యకర్తలకు అందించిందని చెప్పారు. సుందరయ్య అంతర్జాతీయ ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. ప్రజాపోరాటాలే కాకుండా సుంద రయ్య నిష్కళంక రాజకీయవేత్త అని కొనియాడారు. కష్టజీవుల రాజ్య స్థాపనకు, దోపిడీ పీడన లేని సమాజ నిర్మాణానికి కృషి చేయడమే మనం ఆయనికచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లక్ష్మణరావు, ఉమామహేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయ కులు యం.సాంబిరెడ్డి, డాల్‌మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటసుబ్బయ్య, ఈశ్వరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'పుచ్చలపల్లి' వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: కమ్యూనిస్ట్ యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని స్థానిక బొమ్మల సెంటర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. కమ్యూనిస్టులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బండి శంకరయ్య, సిఐటీయు జిల్లా కార్యదర్శి మజుందార్, కె.శ్రీనివాసరావు, తెలగతోటి పేతురు, బి.చినదాసు, మత్తే డేవిడ్, సుబ్బారావు, పూరిమెట్ల రాజశేఖర్ ఉన్నారు.

యానాదుల సంక్షేమం అభ్యున్నతికి కృషి చేస్తా

విశాలాంధ్ర - బాపట్ల : యానాదుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల ఆంజనేయులు తెలిపారు. యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువిధుల శంకర్ ప్రసాద్ ఆదివారం గుంటూరులోను కలిసి శాలువా,పుష్పగుచ్చాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బూర్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని యానాదులు నాకు మద్దతు తెల్పి నాకు ఓట్లు వేసి నన్ను గెలిపించేందుకు కృషి చేసిన వారందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు, లోన్లు ఇప్పించి,వారి అభివృద్ధికి వెల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ కన్నా రవి, పత్తిపాడు నియోజకవర్గ నాయకులు చెలంచెర్ల భాస్కరరావు, గేరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారులు అప్పగింత

విశాలాంధ్ర - బాపట్ల : వేసవి సెలవులు కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో సూర్య లంక తీరానికి వస్తున్నారని ఆదివారం ముగ్గురు చిన్నారులు తప్పిపోగా వారి తల్లిదండ్రులకు పిల్లలను అప్పగించడం జరిగిందని సూర్యలంక పోలీసు అవుట్ పోస్టు అధి కారులు నరసింహ మూర్తి తెలిపారు. అదే విధంగా విజయవాడకు చెందిన రామ్‌కుమార్ ఐ10 కారు తాళాలు సూర్యలంకలో సముద్ర స్నానానికి వచ్చి పోకోట్టుకోగా ఆశీర్వాదం తాళాలు వారికి అందజేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర - మార్టూరు : రోడ్డు ప్రమాదం లో గాయ పడిన ఓ మహిళ చికిత్స పొందుతూ ఆసుపత్రి లో మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. బాధిత కుటుంబం, పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన సిరికొండ వెంకటేశ్వర్లు, నాగమ్మ (60)దంపతులు మార్టూరు జాతీయ రహదారిప క్కన బంకు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 13వ తేదీ సాయంత్రం జాతీయ రహదారి పక్కన సుధా వే బ్రిడ్జి ఎదురు నడిచి వెళుతున్న నాగమ్మను యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామానికి చెందిన అయినాల సంపత్ కుమార్ బైకుపై వెళుతూ నాగమ్మను ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగమ్మను అదేరోజు గుంటూరులోని ప్రైవేటుఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగమ్మపరిస్థితి విషమించి మృతి చెందినట్లు ఆమె బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మహబూబ్ బాషా తెలిపారు.

ప్రపంచ నాయకుడు హోచిమిన్ చిరస్మరణీయులు

విశాలాంధ్ర- తెనాలి : ప్రపంచ విప్లవ నాయకుడు, వియత్నాం దేశ పరిపాలనా దక్షుడు హోచిమిన్ జయంతి తెనాలి ఇస్కఫ్ హాలులో ఆదివారం జరిగింది. సభకు కొల్లిపర మండల ఇస్కఫ్ నాయకుడు తుంగా బాలస్వామి అధ్యక్షత వహించి మాట్లాడుతూ హోచి మిన్ సారధ్యంలో అమెరికా సామ్రాజ్య వాదులను ఎదుర్కొని కమ్యూనిస్టు దేశాన్ని నెలకొల్పారని చెప్పారు. అమెరికా సామ్రాజ్యవాదులతో నాడు నదీతీరంలో గృహల్లో ఎన్నో కష్టాలు పడి వారిని ఎదిరించి వియత్నాంను కమ్యూనిస్టు పార్టీ దేశంగా మలిచారని ఆయనకు నివాళులర్పించారు. సభలో ఇస్కఫ్ జాతీయ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి బొల్లిముంత కృష్ణ వియత్నాంలో నేటికి ప్రజల జీవనవిధానం సుఖవంతంగా వుందని కమ్యూనిస్టు పార్టీ దేశంగా ప్రజలు సుఖసంతోషాలతో మెలగుతున్నారని చెప్పారు. వియత్నాం ప్రజారాజ్యంగా విలసిల్లుతుందని నేటి యువతరం వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సంక్షేమం కోసం సమాజ సేవ చేయాలన్నారు. గురజాడ రచించిన గేయంలో స్వంతలాభం కొంతమానుకో పొరుగువారికి తోడుపడవోయ్ అనే భావంతో మెలగాలని హితవు పలికారు. హోచిమిన్ జీవితవిశేషాలను వివరిం చారు. వియత్నాం దేశంలో కమ్యూనిస్టు పార్టీ పరిపాలనకు శ్రీకారం చుట్టిన మేధావిగా ఆయన ఆ దేశ ప్రజలకు చేసిన సేవలను వివరించారు. సాంస్కృతిక విభాగ కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ వియత్నాం దేశంలో సాంస్కృతికంగా కళలు అభివృద్ధి చెందా యని వాటిని గురించి వివరించారు. ఇస్కఫ్ సభ్యులు ఆలూరి సత్యేంద్రనాథ్, కాకుమాను గోపాలకృష్ణ, నాగరాజులు, శ్రీదేవి, బెజ్జంకి నాగమణి, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య మార్గంలో పయనిద్దాం

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : సుందరయ్య మార్గంలో పయనిద్దాం.. సమాజాన్ని మారుద్దాం అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తొలి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ తాడేపల్లి పట్టణంలోని మేకా అమరారెడ్డి భవన్‌లో వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కృష్ణయ్య మాట్లాడుతూ సుందరయ్య గొప్ప ఆచరణవాదని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడిన గొప్ప వక్తి అని కొనియాడారు. భూస్వాముల కుటుంబంలో పుట్టిన, నిత్యం పేదల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం పనిచేసారని అన్నారు. తన ఆస్తి మొత్తాన్ని పార్టీ నిర్మాణం కోసం త్యాగం చేసారని, అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ 13న ముగిసిన ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, వైసీపీ ఓటమికి కృషి చేసిన కార్యకర్తలను అభినందించారు. సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. గెలిచిన, ఓడినా నిత్యం ప్రజల కోసం తన జీవితం అని అన్నారు. ఈ సభలో రూరల్ మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, నాయకులు గాదె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి కృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు

- ▲ విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- ▲ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు
- ▲ జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ ప్రాంగణంలో చుట్టు పక్కల ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్‌లలో ఎన్నికల కమీషన్ నియమావళి ప్రకారం పెట్రోల్, డీజిల్‌లను విడిగా బాటిల్స్‌లో పోయడం నిషేధమని, ఏ పెట్రోల్ బంక్ వారు అయిన రూల్స్ పాటించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. ఎన్ని కల కౌంటింగ్‌కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీ లకు అనుమతి లేదని, ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో బాణసంచాలు నిల్వ ఉంచే కేంద్రాల్లో పోలీసు అధికారులు, ఫైర్ అధికారుల సమన్వయంతో బాణసంచాల గోడౌన్‌లను తనిఖీలు నిర్వహించాల న్నారు. కౌంటింగ్ సందర్భంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాల్లో, ముఖ్య ప్రధాన కూడళ్లలో పోలీసు పికెట్లతో కూడిన బందోబస్తును ఏర్పాటు చేయటం జరుగు తుందన్నారు. జిల్లాలో స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఇంకా పలు సూచనలు చేశారు:

◆ ఎన్నికల కోడ్, సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్నా ఎక్కువ మంది ఒక చోట గుమికూడి ఉండరాదు. బహిరంగ సభలు, సమావే శాలు, ర్యాలీలు నిర్వహించరాదు.

◆ ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను/కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయటం, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం /వదంతులను పెట్టి ప్రచారం చేయటం నేరం. అలా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

◆ అనుమతులు లేకుండా బాణాసంచా కాల్చటం, ఇతర పార్టీ అభ్యర్థుల/ కార్యకర్తల ఇంటి ముందు కవ్వించే విధంగా బాణాసంచా కాల్చి రెచ్చగొట్టే విధముగా ప్రవర్తించిన వారిపై చట్టపర ంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

◆ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

◆ యువత బైకులకు సైలెన్సర్లు తీసి, ఎక్కువ శబ్దం చేస్తూ బైకులను నడిపే వారిపై కేసులు నమోదు చేసి, బైకులు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

◆ గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

◆ ఎన్నికల కమీషన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించి, ముందస్తు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కోరారు.

సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-తాడికొండ : చిరస్మరణీయులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కంచమాటి అజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం సుందరయ్య 39వ వర్ధంతి జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడారు. భూస్వామ్య ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య దేశానికి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. కార్మిక, కర్షక, వ్యవసాయ, రైతాంగ, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కె.పూర్ణచంద్రరావు, బాణావత్ భద్రయ్య, ఇమ్మడి రామా రావు, సంకురు రాజు, జోజి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నమయ్య పాటల పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తనా సేవాబృందం వారి ఆధ్వర్యంలో ఆదివారం బోసురోడ్డులోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో అన్నమయ్య పాటల పోటీలు జరిగాయి. అన్నమాచార్యుల వారి 616వ జయంతి సందర్భంగా నిర్వ హించిన పోటీలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. సంస్థ కన్వీనర్ కొండవి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలబాలికల్లో భక్తి భావం పెంపొందించేందుకు నిరంతరం ఈ సంస్థ కృషిచేస్తుందని ఆ లక్ష్యంతో పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అన్నమాచార్య సంకీర్తనల ప్రచారం నిరంతరం జరుగుతుందన్నారు. అన్నమాచార్య జీవితవిశేషాలను వివరించారు. న్యాయనిర్ణేతలుగా విజయవాడ ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, న్యూస్ అసిస్టెంట్ ఎడిటర్, మ్యూజిక్ డిప్లమా టీచర్, కె.ఎన్.పూర్ణచంద్రిక వ్యవహరించారు. కొండవి వసుం ధర, లక్కరాజు కనకదుర్గ న్యాయనిర్ణేతలకు సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో సభ్యులు అంది బాలచంద్రమౌళి, పెరవలి వంశీకృష్ణ, రమాదేవి, రజిని, శాంతి రాజేశ్వరి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-మంగళగిరి : 25 ఏళ్ల తర్వాత చదువులమ్మ తల్లి ఒడిలో మరోసారి కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు, అల్లర్లు గుర్తు చేసుకుంటూ... తమను ఎంతో ఉన్నతులుగా తీర్చిదిద్దిన గురువర్యులను సత్కరించుకొని మరోసారి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వివరాలు చూద్దాం. మంగళగిరి సీకే బాలుర హైస్కూల్లో ఆదివారం హైస్కూల్లో 1994 నుంచి 1999 వరకు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. 220 మంది పూర్వ విద్యార్థులకు గాను 110 మంది విద్యార్థులు సమ్మేళనంకు హాజరయ్యారు. ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. తొలుత ఆత్మీయ సమ్మేళనం ప్రారంభంలో తమతోపాటు విద్యనభ్యసించి గతించిన పూర్వ విద్యార్థులకు, విద్య నేర్పిన కొంతమంది మరణించిన ఉపాధ్యాయులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు పూర్వ విద్యార్థి రేఖా నరేష్ అధ్యక్షత వహిం చారు. సభలో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను, నాటి నాన్ టీచింగ్ స్టాఫ్‌కు, ప్రస్తుతం హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెం టోలను అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ మంచా విజయమోహనరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిపి, నాటి ఉపాధ్యాయులను సత్కరించడం సంతోషంగా ఉంద న్నారు. నాటి విద్యార్థులు నేడు వివిధ రంగాలలో స్థిరపడిన వారందరూ తమ వృత్తులలో అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో కాలం గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాడు విద్య నేర్పిన గురువులు జంజనం పాండురంగా రావు, దామర్ల కనకలింగేశ్వరరావు, అత్తోట రత్నబాబు, గోలి యోగేశ్వరరావు, గద్దె నరసింహారావు, రావుల సైదులు, కోర అమ్మాజీ, తుమ్మ నాగేశ్వరరావు, కాట్రు రామా రావు, ఎస్.రామ హనుమాన్, పంచల సాంబశివ రావు, పూర్వ విద్యార్థులు జంజనం సతీష్, మద్దెల కిషోర్, చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు హైస్కూల్ ఆవరణలో గురువులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

బాధ్యతను పెంచేలా ఉద్యోగుల సమన్వయ కమిటీ కృషి

- ఉద్యోగుల సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజాస్వామిక స్పృహను కలిగించటంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించేలా ఉద్యోగుల సమన్వయ కమిటీ దశాబ్దాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కృషి చేస్తుందని ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం సమావేశ మందిరం సూర్యారావు ప్రాంగణంలో ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి సమావేశం నిర్వహించారు. 'ముందు మనం మానవులం, పౌరులం, ఆ తర్వాతే ఉద్యోగులం' అనే పుస్తకాన్ని విరసం రాష్ట్ర నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో శాస్త్రీయ సోషలిజాన్ని ప్రచారంతో పాటు ఆచరింప చేయటం ద్వారానే దోపిడీ రహిత సమసమాజాన్ని నెలకొల్పేలా ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు పద్మజ షా 'సామాజిక బాధ్యత' అంశంపై..ఏఎన్‌యూ ప్రొఫెసర్ జి.అంజిరెడ్డి 'భారత రాజ్యాంగం-బీజేపీ వైఖరి' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమన్వయ కమిటీ జేఏసీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ జీడీ హనుమంత రావు 'ఉద్యోగ వికాసం' పత్రిక ఆవిష్కరణ గావించారు. ప్రజా గాయకులు గని, బెన్హర్ బాబులు పాడిన అభ్యుదయ చైతన్య గీతాలు అలరించాయి. డీఆర్ మంజుల సభకు స్వాగతం పలుకగా కార్యక్రమంలో సమన్వయ కమిటీ కార్యదర్శి ఎస్ఎస్ గాంధీ ఉద్యోగ వికాసం పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్వీ నరసింహారావు, టి.శ్రీనివాసరావు, ఉద్యోగ క్రాంతి సంపాదకులు ఎస్.వెంకటేశ్వర్లు, కో-ఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జి.హనుమంతరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో టీడీపీ నాయకులు మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని గారపాడు గ్రామానికి చెందిన మన్నెం వెంకటేశ్వరరావు గుండెపోటుతో పెదకూరపాడు గ్రామానికి చెందిన అత్తిపట్ల సామ్రాజ్యం మండల పరిధిలోని పరస గ్రామానికి చెందిన సరిపుడి శ్రీనివాసరావు అనారోగ్యముతో ఆదివారం మృతిచెందగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ వెంకటేశ్వరరావు భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1983 నుండి ఆనాటి నుండి ఈనాటి వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడిగా ఎదిగిన వెంకటేశ్వరరావు మృతి చెందటం బాధాకరమని శ్రీధర్ అన్నారు. నివాళులర్పించిన వారిలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెనుమంచు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్, నీటి సంఘం మాజీ చైర్మన్ వడ్డమూడి అప్పారావు, మక్కెర సాగర్, మాజీ సర్పంచి నంబూరు నాగేశ్వరరావు, అంద్ర కొండలరావు, గంగాధర్, అమరయ్య బెల్లంకొండ, రాంగోపాలరావు తదితరులు ఉన్నారు.

విద్యార్థికి రూ.2వేలు మెరిట్ స్కాలర్‌షిప్

విశాలాంధ్ర-పెదకూరపాడు : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి సహకారంతో. మండల పరిధిలోని కాశిపాడు గ్రామానికి చెందిన జోసఫ్ కుమార్తె సంతోషం 97శాతం విద్యార్థినికి మెరిట్ స్కాలర్‌షిప్ కింద రూ.2వేలు ఆర్థిక సాయం అందించినట్లు ప్రవాస భారతీయుడు ఎన్నారై నిర్వాహకులు మాగులూరి ఫౌండేషన్ చైర్మన్ మాగులూరి భాను ప్రకాష్ మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు వారి భవిష్యత్తు కొరకు ఆర్థిక సహాయం స్కాలర్‌షిప్లు అందిస్తున్నామని అన్నారు.

ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఏపి మోడల్ జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ప్రవేశం కొరకు ఈ నెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము విద్య అభ్యసించే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 22న ఆఖరు తేదీగా నిర్ణయించామని అన్నారు. తమ కళాశాలలో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపులు ఉన్నాయని అన్నారు. ఆయా గ్రూపులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు హాస్టల్ వసతి సౌకర్యం ఉందని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో పైన తెలిపిన గ్రూపులలో విద్య అభ్యసించేందుకు పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. పదవతరగతి లో వచ్చిన మెరిట్ మార్కులు, ప్రభుత్వం వారి రిజర్వేషన్లు అనుసరించి సీట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఆన్‌లైన్‌లో ఏపీఎంఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు కాలేజీలో సంప్రదించాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో నిరంతరం ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రైమ్ హాస్పిటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ తెలిపారు. ఆదివారం ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గుంటూరు రూరల్ పరిధిలోని చిన్న పలకలూరులో ఉచిత మెగా వైద్య శిబిరంలో నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన జనరల్ మెడిసిన్, ఆర్థోపెటిక్, న్యూరాలజీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పీడియాట్రీషియన్, పలమనాలజిస్ట్, స్త్రీల ప్రసూతి విభాగం ఇతర రుగ్మతలకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లు చిన్న పలకలూరుకు విచ్చేసి ప్రజలకు ఉచితంగా అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ప్రతిఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డివైడర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగర పరిధిలోని చినకాకాని గ్రామం వద్ద హైవే నుంచి ఆర్టీసీ బస్సు డివైడర్‌కు ఢీకొని దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. గుంటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళుతుండగా మంగళగిరి సమీపం లోని చినకా కాని గ్రామం వద్ద బైపాస్ రోడ్‌లో వెళ్తూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. డ్రైవర్ సమయస్ఫూర్తిగా బస్సు నిలిపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద స్థలాన్ని సందర్శించిన మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ ప్రమాదానికి గల కారణాలను బస్సు డ్రైవర్‌ని అడిగి తెలుసుకున్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్పీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం : గుంటూరు ఉమ్మడి జిల్లాలో గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ తరువాత హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని, వీటిలో దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని అన్నారు. జూన్ 4వ తేది కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. 4వ తేది వరకు ఎన్నికల కమీషన్ కోడ్ నిబంధనలు విధించిందని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఎన్నికల కోడ్ జూన్ 6వ తేది వరకు అమలులో ఉందని, కోడ్ ఉన్న సమయంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, సీఐ వీరేంద్ర కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై వీరనారాయణ పాల్గొన్నారు.

ఉండవల్లిలో సుందరయ్యకు నివాళి

విశాలాంధ్ర-తాడేపల్లి : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉండవల్లి సెంటర్ సీపీఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఈమని రామారావు, వల్లభపురం వెంకటేశ్వరరావు, కొర్రప్రోలు ఈశ్వరరెడ్డి, సీహెచ్ సుందరరావు పాల్గొన్నారు.

టీడీపీ కూటమికి 155 సీట్లు ఖాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : జూన్ 4వ తేదీన రానున్న ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, ఎన్డీఏ కూటమికి 155 సీట్లు రావడం ఖాయ మని అలాగే 22 ఎంపీ స్థానాలు రావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర రావు యాదవ్, తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళ్లం బాపిరెడ్డి అన్నారు. తాడేపల్లి కళ్లం బాపిరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ వైసీపీకి కొన్నిప్రాంతాల్లో కనీసం డిపాజిట్లు కూడా రావన్నారు. రాష్ట్రంలో 85 శాతం ఓట్లు వేశారని అన్నారు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో 87 శాతం ఓట్ పర్సంటేజ్ రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. నారా లోకేష్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేద ప్రజల పక్షాన నిలిచారని అన్నారు. మంగళగిరిలో నారా లోకేష్ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఓటమి భయంతో మహానాడు జరపలేదని చెప్పడం చాలా సిగ్గుచేటని అన్నారు. వైసీపీ ఓటమి భయంతో బొత్స లాంటి కొంతమంది మంత్రులు ఈ విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు సృష్టించిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు. కళ్ళం బాపిరెడ్డి మాట్లాడుతూ గతంలో నారా లోకేష్ ఓడిపోయినప్పటికీ ప్రెస్టేజ్‌గా తీసుకొని తన సొంత నియోజకవర్గంగా గడచిన ఐదు సంవత్సరాలలో ప్రజలతో మమేకమై అనేక రకాలైన సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు దగ్గరయ్యారన్నారు. మంగళగిరిలో నారా లోకేష్‌కి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. మాచర్ల, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, సత్తెనపల్లి ప్రాంతాలలో అనేక భయానక పరిస్థితులు సృష్టించారని విమర్శించారు. పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు, కత్తులు, గొడ్డళ్ళు, వైసీపీలలో ఇళ్లలో దొరికాయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజక వర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు బుర్ర ముక్కు శ్రీనివాసరెడ్డి, టీడీపీ తాడేపల్లి పట్టణ ఆర్గనైజర్ సెక్రెటరీ మండవ గోపాలరావు, సీనియర్ నాయకులు మున్నంగి సంజీవరెడ్డి, బత్తుల తిరుపతయ్య పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఎంచుకునే గ్రూప్స్ పైనే విద్యార్థి భవిష్యత్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇంటర్మీడియట్‌లో ఎంచుకునే గ్రూప్స్ పైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని హోప్‌విన్ హాస్పిటల్ చైర్మన్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన అన్నారు. వరంగల్ హన్మకొండలో ఉన్న షాహీన్ జూనియర్ కళాశాలలో '10వ తరగతి పూర్తయిన విద్యార్థులకు ఏ కోర్సు చేస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి'అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ షమ సుల్తానా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అవగాహన అనేది ప్రామాణికమని అన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తైతే ఇప్పటి నుంచి చదవటం అనేది ఓ మైలు రాయిలాంటిదని సూచించారు. వివేకంతో ఆలోచించి గ్రూప్స్‌ను ఎంపిక చేసుకోవడంపైనే వారి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. మీ మంచి చదువుతోనే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొంది ఆర్థికంగా స్థిరపడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖదీర్, వరంగల్ షాహీన్ కళాశాల ప్రిన్సిపల్ జి.రత్తయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతంలో కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండల పరిధిలోని ఐనవోలులో ఆదివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక లూథరన్ చర్చి సహకారంతో మండడంలోని హాసిని సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాల వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య పరమైన సూచనలు చేశారు. సుమారు 150 మంది వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందారు. చర్చి ఫాదర్ ఐజాక్ సామియేలు, వైద్య సిబ్బంది షేక్ భాషా, కిషోర్, ప్రియాంక, నిర్మల, కె.పున్నారావు పాల్గొన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు కలిగి ఉన్నవారికి మందడంలోని హాసిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో కంటి శస్త్ర చికిత్సలు అందించడం జరుగుతుందని డాక్టర్ షేక్ రహీం భాషా తెలిపారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అవగాహన సదస్సు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని కావున విద్యార్థులు,యువకులు,సామాజికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం చీరాల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో బత్తుల శామ్యూల్,ఉటుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ చీరాల శాఖ అధ్యక్షులు గాదె హరిహరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. ఈ సదస్సుకు లాయర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ప్రజలు, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ

విశాలాంధ్ర -మార్టూరు : వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా మార్టూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థిని విద్యార్థులచే నీతి కథల పుస్తకాలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలకు సంబంధించి పుస్తకాలు అదేవిధంగా విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు చదివించడం జరిగింది. మానసిక ఆనందాన్ని పెంపొందించుటకు క్యారం బోర్డ్ వైకుంటపాని పాములిచ్చిన ఆటలు ఆడించడం జరిగిందని గ్రంథాలయ పాలకులు రామారావు తెలిపారు.

అధ్యయనంతో నాయకత్వ లక్షణాలు

విశాలాంధ్ర - చీరాల : నాయకుల జీవితాలు అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు.ఆదివారం చీరాల శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ విద్యార్థులతో నీతి కథలు చదివించడం వలన విద్యార్థులలో ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులతో నీతి కథలు,విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు,జాతీయ నాయకుల జీవిత చరిత్రలకు సంబందించిన పుస్తకాలతో పుస్తకపఠనం చేయించి మరల వారి చేత కథను విద్యార్థులకు చెప్పించారు.విద్యార్థులతో యాక్షన్ రియాక్షన్ ఆటను ఆడించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, దేవరపల్లికి చెందిన తోకల హరిబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు తోకల కృష్ణమోహన్ రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు మూడంచెల భద్రత

- ◆ ప్రతి ఒక్కరూ కచ్చితంగా నిబంధనలను పాటించాలి
- ◆ లెక్కింపు రోజు 144 సెక్షన్ అమలు
- ◆ జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాలు స్ట్రాంగ్ రూముల భద్రత కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో, జిల్లాలోని డిఎస్పీలతో ఆదివారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ ఓట్ల లెక్కింపు రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల కాంపౌండ్ వాల్ నుండి 100 మీటర్ల బయట బారికేడింగ్ చేయాలన్నారు. లోపలికి ఎటువంటి వాహనాన్ని లోపలికి అనుమతించకూడదని ప్రధాన ద్వారం వద్ద అభ్యర్థులను,కౌంటింగ్ ఏజెంట్లను,కౌంటింగ్ సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు. నియోజకవర్గాల ఆర్వోలు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు అనంతరం జరుగుతున్న పరిణామాల మీద ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇప్పటికే పలు ఘటనలపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినట్లు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా బైండోవర్లు చేశామని గతంలో బైండవర్లు చేసినప్పటికీ ఎన్నికలలో అవాంఛనీయ ఘటనలకు ఘర్షణలకు పాల్పడిన వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఫైన్ వేసేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి ర్యాలీలు ఊరేగింపులు,బాణాసంచా కాల్చడం నిషేధమని తెలిపారు.దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న బాణాసంచా దుకాణదారులకు నోటీసులు అందించేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల యాజమాన్యాలు కూడా లూజు పెట్రోలు క్యాన్లు, బాటిల్‌లలో కొట్టకుండా ఉండేట్లు నోటీసులు ఇస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఆర్వోలు,జిల్లాలోని డిఎస్పీలు, ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - రేపల్లె : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి సభ స్థానిక సీపీఎం కార్యాలయంలో పుట్టగుంట ఆది నారాయణ కుటుంబ సభ్యులు సౌజన్యంతో సుందర య్య చిత్రపటానికి సీపీఎం పట్టణకార్యదర్శి సి హెచ్.మణిలాల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా, ఆంధ్రరాష్ట్ర శాసన సభనేతగా,పార్లమెంట్ నేతగా ప్రజాసమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీ యాలలో ప్రజా ప్రతినిధిగా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేత,స్వాతంత్ర సమర యోధుడిగా పోరాటాలలో ముందుండి నడిచార న్నారు.నేడు దేశరాజకీయాల్లో నిస్వార్థంగా ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకునే సుందరయ్య లాంటి నాయకులుకనుమరుగయ్యారు, కార్పొ రేట్ స్థాయిలో వ్యాపారవేత్తలు,హత్యా రాజకీయా ల్లో నేరస్తులుగా ఉన్నా వాళ్ళు రాజకీయాల్లోకి రావటం సిగ్గుచేటు అన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించినా సుందరయ్య ప్రజ లందరి స మానత్వం కోసం కులసమస్య మీద,అంటరానితనంపై దళితులతో సంపక్తి బోజనాలు ఏర్పాటు చేయడం,ప్రజాప్రతినిధిగా సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్ళినా నిరాడంబరంగా జీవించినా మహొన్నతవ్యక్తి సుందరయ్య అన్నారు.వ్యవసాయకార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో సంఘాలు ఏర్పాటు,సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కార్మికులు,రైతాంగం, ప్రజా సమస్యలపై సుందరయ్యని ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలు పోరాటంలో ముందంజలో ఉంటుందన్నారు. సిపిఎం,ప్రజా సంఘాలు నేతలు కెవి.లక్ష్మణరావు, జె. ధర్మరాజు,వి.మావో, ఆగస్టిన్,ఎం. వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పశువుల యజమానులకు అవగాహన సదస్సు

- రైల్వే ట్రాక్‌లపై సంచరిస్తూ రైలు కింద పశువులు పడిన యెడల పశు యజమానులకు రైల్వే యాక్ట్ ప్రకారం కఠినమైన చర్యలు మరియు శిక్షార్హులు

విశాలాంధ్ర-మార్కాపురం : రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే పరిసర గ్రామాలలో గుంటూరు ఆర్ పి ఎఫ్ సెక్యూరిటీ కమిషనర్ సత్య వరప్రసాద్ ఏఎస్‌సి శైలేష్ కుమార్ ఆదేశాలతో నరసరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో మార్కాపురం ఆర్పిఎఫ్ ఎస్సై వెంకటేశ్వరరావు సమక్షంలో ఆదివారం రాయవరం, కేత గుడిపి గ్రామ ప్రజలకు రైల్వే ట్రాక్ లపై పశువుల కాపరులుకు అవగాహన సదస్సు జరిగింది. రైల్వే ట్రాక్‌కు సమీపంలో గల గ్రామాలలో సంచరిస్తూ తమ పశువులను మేత కొరకు పశువుల యజమానులు రైల్వే ట్రాక్ పై వదలడం వలన గత వారం రోజులలో దాదాపు 20 బర్రెలు తమ ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురించి ప్రజలను ముందస్తుగా జాగ్రత్త పరచడం జరిగింది. ఇటువంటి సంఘటన కు బాధ్యులైన పశువుల యజమానులపై రైల్వే చట్ట పరమయినా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ చర్యల వలన ప్రజలు వారి విలువైన పశువుల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా వేగంగా వెళ్ళు రైలు ఢీ కొట్టడంతో రైలుకు కూడా అనేక సందర్భాలలో ప్రమాదం జరుగుతుందని అన్నారు. రైల్వే ప్రమాదాలలో చని పోయిన పశువుల యజమానులపై రైల్వే చట్టం ప్రకారం జైలు శిక్ష జరిమానా కూడా విధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్పిఎఫ్ కానిస్టేబుల్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మానవ సిద్ధాంతాల్లో అత్యుత్తమం మార్క్సిజం

విశాలాంధ్ర - చీరాల : మానవ సమాజం ఆవిర్భవించిన నాటి నుండి సామాజిక తాత్విక సిద్ధాంతాలలో మార్క్సిజం అత్యున్నతమైనదని సీనియర్ సిటిజన్స్ నాయకులు గాదె హరిహరరావు అన్నారు.ఆదివారం చీరాల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో హేతువాద మానవవాద సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మార్క్సి జం,బుద్ధిజం,హేతువాదం, గాంధీయిజం అంబేద్కరిజం వంటి విభిన్న సిద్ధాంతాలన్నీ మానవ సమాజ శ్రేయస్సు కోసమే మహనీయులు రూపొందించారన్నారు.విభిన్న సిద్ధాంతాల్లో ఉన్న చిన్న చిన్నబేధాభిప్రాయాలను మిత్ర వైరుధ్యాలుగా పరిష్కరించుకోవాలని,ప్రస్తుత 2024 సార్వత్రిక ఎన్నికల్లో మన సామాజిక వ్యవస్థలోని రుగ్మతలు ఎన్నో బహిర్గతమైనా యన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కట్టా రాజ్ వినయ్ కుమార్,అత్తులూరి రామారావు, వి.ఎస్.ఆర్ శర్మ,ఎ.నాగ వీరబ్రహ్మాచారి,ఎన్వీ ప్రసాద్‌రావు,బక్క జయరామిరెడ్డి,మేడ వెంకటరావు, ఏ.బాబురావు రవీంద్రనాథ్,నాగమనోహర్ లోహియా, నాగేశ్వరరావు,కోటేశ్వరావు,కోట వెంకటేశ్వర్‌రెడ్డి, హనుమంతరావు,శివాంజనేయప్రసాదుపాల్గొన్నారు.

'ఉగ్ర' గెలుపును ఎవరు ఆపలేరు

- టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని మండల టీడీపీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి సురేష్, బోయిన మహేంద్ర, నుసుంషాను, ఎస్ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పదివేల భారీ మెజార్టీతో గెలుస్తారని, అదే విధంగా రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని అన్నారు. రాక్షస పాలన నశించిపోతుందని అన్నారు. రాష్ట్రంలో 82 శాతం పోలింగ్ జరగడంతోనే ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని వారు దీమా వ్యక్తం చేశారు.